తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం | సూర్యపేట | యాద్రాద్రి భువనగిరి
సోమవారం
02 మార్చి 2026
పేజీలు : 8
Follow :



## మండలంలో

### అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

# జోరుగా ఇసుక దందా!

- ఇందిరమ్మ ఇంటిక ఇసుకకు అనుమతులు లేవు
- అడవులు నుండి ఇసుక ఎలా వస్తుంది?




**అన్నపురెడ్డిపల్లి మార్చి 1 (జనంసాక్షి):** అన్నపురెడ్డిపల్లి మండలంలో అక్రమ ఇసుక తవ్వకాలు మళ్లీ ఊపందుకున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేళల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇసుక అక్రమంగా అధిక ధరలతో విక్రయించబడుతుండటంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక ప్రజలు ప్రకారం, మండల పరిధిలోని చెరువులు, వాగులు, అడవులు నుండి భారీగా రాత్రులు సమయంలో ఇసుక తవ్వకాలు జరుగు తున్నాయి. రాత్రి వేళల్లో పోలీసులు, రెవెన్యూ అధికారులు పర్యవేక్షణ సరిగా లేకపోవడం వల్ల ఈ దందా బహిరంగంగా సాగుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. కొందరు ప్రభావశీలుల అండతోనే ఈ అక్రమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇసుక అక్రమ తవ్వకాల వల్ల భూగర్భ జలాలు తగ్గిపోవడంతో పాటు వ్యవసాయ భూములు దెబ్బతింటున్నాయి. చెరువుల వండ్లు బలహీన పడటంతో వర్షాకాలంలో వరద ముప్పు పెరిగే అవకాశముందని పలువురు అవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పెద్దగా చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఎన్ని పిర్యాదులు అధికారులకు చేసిన అక్రమ రవాణా ఆగడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అక్రమ తవ్వకాలపై దాడులు నిర్వహిస్తారా లేదా అన్నది చూడాల్సి ఉంది. మండల ప్రజలు పారదర్శక విచారణతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జమ్మాపురంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి (జనంసాక్షి):** భువనగిరి మండలం జమ్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మించే మహిళా భవన్ కు శంకుస్థాపన చేసిన భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ అనిల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తా అని హమి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నోరదాయ స్వరూప, పోత్నాక్ ప్రమోద్ కుమార్, కృష్ణ రెడ్డి, ఎడ్ల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాత జ్ఞాపకాలు.. కొత్త సంకల్పాలు

- 25 ఏళ్ల తరువాత కలుసుకున్న స్నేహబంధం
- ఆనందోత్సాహాల మధ్య శ్రీ సరస్వతి విద్యామందిర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**భూదాన్ పోచంపల్లి, మార్చి 1 (జనంసాక్షి):** పట్టణ కేంద్రంలోని కర్నాటి కాంప్లెక్స్‌లో శ్రీ సరస్వతి విద్యామందిర్ ఎస్.ఎస్.సి 2000?2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సుమారు 25 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకుని పాత జ్ఞాపకాలను తలుచుకున్నారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, కృష్ణ కుమార్, బస్వారెడ్డి, మహేష్, విజయ భాస్కర్ రెడ్డి, వెంకటేష్ చారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు విద్యార్థుల విజయాలను అభినందిస్తూ, క్రమశిక్షణ, కష్టపడి చదవడం, గురువుల పట్ల గౌరవం వంటి విలువలను జీవితాంతం పాటించాలని సూచించారు. తమ తమ వృత్తుల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుని, సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని సంకల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పూలమాలలు వేసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, స్మృతిచిహ్నాల పంపిణీ, సామూహిక విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బండారు ప్రకాష్ రెడ్డి, చెరుకు శ్రీనివాస్, రజిత, యాది రెడ్డి, సాయి మురళి, గీత, కర్నాటి పాండు, రజిని, లావణ్య, తిరుమలేష్, కొండల్ రెడ్డి, అనిల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం



**సూర్యాపేట (జనంసాక్షి):** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యలో వారిధిలా ఉంటూ అనునిత్యం వార్తల సేకరణలో బిజీగా ఉండే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా కేంద్రంలోని వెన్నెల హాస్పిటల్ డాక్టర్ నరేష్ మామిడి, డాక్టర్ దివ్య, హాస్పిటల్ నిర్వాహకులు బయ్య దయాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కొరకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో జర్నలిస్టులకు బీపీ, షుగర్,ఈసీజీ, ఊపిరితిత్తులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతర ఒత్తిడి,తీరిక లేని పని వేళల కారణంగా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం ముఖ్యమని సూచించారు.ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జర్నలిస్టులకు వెన్నెల ఆసుపత్రిలో ఓపి ఫీజు లేకుండా ఉచితంగా చూస్తామని తెలిపారు. టియుడబ్ల్యూజె ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టుల కొరకు వైద్య శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు.టియుడబ్ల్యూజె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యం లో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల ఆసుపత్రి నిర్వాహకులకు, వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.టీఎస్ జెఏ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు వైద్య శిబిరం ఏర్పాటు మంచి ఆలోచన అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె 143 జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య,జర్నలిస్టులు జహంగీర్, శ్రీనివాసరెడ్డి, బచ్చు పురుషోత్తం, వెంకట్ రెడ్డి, ఉయ్యాల నరసయ్య గౌడ్, గుంటి శ్రీను, పెనుగొండ మల్లికార్జున్, కొండ్లె కృష్ణయ్య, తండు వెంకన్న గౌడ్, దోసపాటి అజయ్ కుమార్, వాసా చంద్రశేఖర్, జహీర్, శ్రీనివాస్, సుమన్, రమేష్, సూర్య,వెన్నెల ఆస్పత్రి సిబ్బంది నాగరాజు, మధు,చైతన్య, రియాజ్, రేష్మ,హేమలత, సురేష్,మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలను అందించినందుకు డాక్టర్లను ఘనంగా సన్మానించారు. జర్నలిస్టులు ఎవరికైనా..

### శారీరక దృడత్వంతో పాటు ,మానసిక ఉల్లాసానికి

## క్రీడలు దోహదపడుతాయి

### బీపీల్ సీజన్-3 నీ ప్రారంబించిన కాంగ్రేస్ పార్టి రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

**బీబీనగర్, మార్చి 1 (జనంసాక్షి):** బీబీనగర్ మండల కేంద్రంలో బీబీనగర్ పట్టణ యువకులందరు కలిసి ఎర్పాటు చేసిన బీబీనగర్ ప్రిమియర్ లీగ్ (బీపీల్ ) – సీజన్ – 3 క్రికెట్ పోటీల జెర్సీ లను ఆవిష్కరించి ,అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంబించిన కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ప్రారంబించారు .ఈ సందర్భంగా వారు మాట్లడుతూ యువకుల్లో శారీరక దృడత్వంతో పాటు ,మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడుతాయి అని ,యువకులు మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా ,యువత ఇన్సిపిరేషన్ తో ముందుకు సాగాలని కొరారు.ఈ కార్యక్రమంలో బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ,మాజి ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి ,మాజి మండల కోఅప్షన్ సబ్యులు ఎండీ .అక్బరు ,కాసుల అంజనేయులు గౌడ్ , ఉపసర్పంచ్ గోలి నరసింహ రెడ్డి ,నారగొని మహేష్ ,వార్డు సబ్యులు అకుల రాజ్యలక్ష్మి రవిందర్ ,కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్ ,పంజాల ప్రవీణ్ గౌడ్ ,సోమ శివ ,నెల్లుట్ల శ్రీశైలం ,పిట్టల శ్యామల శ్రీనివాస్ ,బుర్రి సుదర్శన్ ,కట్ట ప్రభాకర్ ,గ్రామ పెద్ద మనుషులు ,యువకులు ,ఆర్గనైసింగ్ కమిటి సబ్యులు తదితరులు పాల్గోన్నారు.



# మహానగరాలకు ధీటుగా శ్రీహర్ష గ్రానైట్స్ సేవలు అభినందనీయం





**సూర్యాపేట (జనంసాక్షి):**
ఇండ్ల నిర్మాణాలు చేసే వారి అభిరుచి మేరకు మహానగరాలకు ధీటుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ హర్ష టైల్స్ మార్బుల్స్ గ్రానైట్స్ ను ప్రారంభించుకోవడం అభినందనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ హర్ష టైల్స్ మార్బుల్స్ గ్రానైట్స్ షోరూం గోదామును వారు ప్రారంభించి మాట్లాడారు.దాదాపు 150 రకాలతో ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా జిల్లా కేంద్రంలోనే మార్బుల్స్ టైల్స్ షో రూమ్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా ఉండాలన్నారు.నిర్వాహకులకు నాగోల్ లో కేంద్రం ఉండటంతో సూర్యాపేటలో కూడా ఉండాలని ఆలోచనతో ట్రాన్స్ పోర్ట్ ఇబ్బందిని నివారించేందుకు ఇక్కడే షోరూమ్, గోదాం ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు శ్రీహర్ష సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చింతిరెడ్డి శేఖర్ రెడ్డి, రణబోతు నరేందర్ రెడ్డి, పాషం శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, ఎంపీ చౌదరి, చింతిరెడ్డి పాపిరెడ్డి, మధు, రామలింగారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హిందువులందరూ గీత పఠనం చేసి గీత నీ ఆచరించాలి

**నాంపల్లి,మార్చి 01(జనంసాక్షి):**
నాంపల్లి మండల కేంద్రం గల శ్రీ సీత రామాంజనేయ స్వామి ఆలయం లో గీత భక్త బృందం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పవిత్రమైన భగవద్గీత పారాయణం ఘనంగా జరిపి గీతా శ్లోకాల మధుర నాదంతో దేవాలయ ప్రాంగణం అంత ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.ఈ సందర్భంగా భజన కార్యక్రమం కూడా నిర్వహించగా, భక్తులు భక్తి,శ్రద్ధలతో పాల్గొన్నారు. గీత యొక్క ప్రాముఖ్యత, మన జీవన విధానంలో గీత బోధించే ధర్మం, కర్తవ్యనిష్ఠ, సమత్వ భావం వంటి అంశాలపై భక్తులకు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నాటి పెద్ద పాపయ్య, ఏరెడ్ల నరసింహ రెడ్డి, అంబల్ల చెన్నయ్య, యాదయ్య గౌడ్, సంగేపు పరంధాములు, కామన బోయిన పరంధములు, అచ్చయ్య, ఎల్ల వెంకటేశం, కామన బోయిన ఈశ్వరయ్య, శ్రీనివాస్, కర్నాటి శ్రీహరి, సందీప్, మహిళ భక్తులు గుర్రం కైలాసమ్మ, ఏరెడ్ల మనోహరమ్మ, సంగేపు భారతమ్మ, నక్క అనురాధ, పున్న పద్మ, సోమేశ్వరి, లలిత తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారిగా

# పూర్తి అదనపు బాధ్యతలు ఇవ్వాలి

### టీయూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

**తుంగతుర్తి మార్చి 1 (జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం మండల విద్యాధికారిగా మండలంలో పనిచేస్తున్న సీనియర్ ప్రధానోపాధ్యాయుడికి మండల విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు ఇవ్వాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి అరవింద్, కస్తూరి కిషన్ ప్రసాదులు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండలాలలో సీనియర్ ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారులుగా పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చారని కానీ అధికారులు మాత్రం తిరుమలగిరి మండలంలో సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కు ఇవ్వకుండా జూనియర్ కు అదరపు బాధ్యతలు ఇవ్వడం విచారకరమన్నారు, మండలంలో సీనియర్ గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులుగా పనిచేస్తున్న దామెర శ్రీనివాస్ ఇవ్వకపోవడం సరైన విధానం కాదని ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి కూడా తీసుకు వెళ్లామని అన్నారు, దామెర శ్రీనివాస్ కు ఉన్న చిన్న వ్యక్తిగతమైన కారణాలను సాకుగా చూపి సీనియర్ గెజిటెడ్ హెడ్మాస్టర్ అయిన శ్రీనివాస్ కు ఎంఈఓ గా అదనపు బాధ్యతలు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు, సర్వీస్ పరంగా ఎలాంటి పొరపాట్లు చేయని ఆయనను కొందరు ఉపాధ్యాయ సంఘం నాయకులు స్వార్థపూరితమైన ఆలోచనలతో ఎంఈఓ గా పూర్తి అదనపు బాధ్యతలు రాకుండా అడ్డుపడుతున్నారని అన్నారు, అనేక సంవత్సరాలుగా తను పనిచేస్తున్న పాఠశాలలను పూర్వ విద్యార్థుల,తల్లిదండ్రుల మరియు ప్రభుత్వ నిధులతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసిన చరిత్ర దామెర శ్రీనివాసది అని అన్నారు, తన పూర్తి సమయాన్ని పాఠశాల మరియు పిల్లల అభివృద్ధి కోసం కేటాయించి అనునిత్యం పాఠశాల అభివృద్ధికి పాటుపడుతుండడం అతని ప్రత్యేకత అని అన్నారు. గత విద్యా సంవత్సరం జిల్లాలో తను పనిచేస్తున్న పాఠశాలలో ఎక్కడ లేని విధంగా 250 కి పైగా కొత్త అడ్మిషన్లు చేయించి, సంవత్సరంలో ఒక్క సెలవు కూడా వాడుకోకుండా పాఠశాల అభివృద్ధికి అనునిత్యం పనిచేస్తుంటాడని అన్నారు . ఇప్పటికైనా జరిగిన పొరపాటున సరిదిద్దుకొని ఆ పోస్టుకు పూర్తి అర్హతలు ఉన్న దామెర శ్రీనివాస్ కు తిరుమలగిరి ఎంఈఓ గా పూర్తి అదనపు బాధ్యతలు ఇవ్వాలని తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా శాఖ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో టీయూటీ ఎఫ్ రాష్ట్ర నాయకులు ఊట్కూరి జానకి రాములు,ధరణికోట రవి కుమార్, యర్రంశెట్టి చలమంద రావు,జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు మామిడి అరవిందు,కస్తూరి కిషన్ ప్రసాద్,సూర్యాపేట జిల్లా నాయకులు కటకం నరసింహ స్వామి,గన్న శ్రీనివాస్,దంతాల జోహార్,నక్కపోతు శ్రీనయ్య,మహ్మద్ షఫీ,శ్రీనివాస చారి,నోముల వైంకన్న తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా జయ సృష్టి-2026 సైన్స్ ఫెయిర్






**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో ఆదివారం జయ సృష్టి-2026 పేరిట సైన్స్ ఫెయిర్ ను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే బొమ్మల కొలువు, భయకంపితులను చేసే డెవిల్ హౌస్, హైడ్రాలిక్ మిషన్స్, పిఎస్ఎల్వీసీ-33, 37 నమూనాలు, నానో ట్యూబ్ నమూనా, సోలార్ ఎనర్జీ, యుద్ధ ట్యాంక్, ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్స్ కంట్రోల్ బై రిమోట్, ఫుడ్ కోర్ట్, స్పేస్ రూమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మెడికల్ క్యాంపులో తల్లిదండ్రులు తమ పిల్లలచే పరీక్షలు చేయించుకుని తమ పిల్లలను డాక్టర్లుగా చూసి ఆనందించారు.ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాల లోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు. భౌతిక, రసాయన, సాంఘిక, జీవశాస్త్రాల విషయాల అనువర్తనాలను సులువుగా అర్థమయ్యేలా తమ ప్రయోగాలతో విద్యార్థులు వివరించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను కనుగొని వాటికి పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. జయ సృష్టి కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను, శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేములకు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యమకారుల ఫోరం

**రామన్నపేట, మార్చి1 (జనంసాక్షి):**
రామన్నపేట మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేసి వారికి న్యాయం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంత్రి పొన్నం ప్రభాకర్ పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించడం చాలా ఆనందకరమైన విషయమని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపాలని ఇచ్చిన పిలుపుమేరకు రామన్నపేట ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ నుంచి స్థానిక నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కి కృతజ్ఞతలు తెలుపుతూ కమిటీ తరపున సాల్వాతో సత్కరించారు. ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలంతో పాటు 25 వేల రూపాయల పింఛన్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని వినతి పత్రం అంద జేశారు. అందు కు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఉద్యమకారులకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని ఉద్యమనే నాయకులు తెలిపారు. ఇట్టి అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన వారిని అమరులు అయిన వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు రెబ్బాసు రాములు ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగన్న డాక్టర్ నకిరేకంటి అశోక్ కుమార్ గడ్డం యాదగిరి నక్క శంకరయ్య మందడి. రవీందర్ రెడ్డి ఏలూరు రవి ఏలే. హరికృష్ణ బెడుద.లింగం, మద్దగల్ల నరసింహ, వంగాల. యాదయ్య, దోమల యాదయ్య, దోమల ముత్తయ్య, ఎర్ర యాదయ్య, పెండెం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం అవసరం





**ఖమ్మం, (జనంసాక్షి) :** విద్యార్థుల విద్యా పురోగతి, క్రమశిక్షణ, ఆరోగ్య పరిరక్షణకు తల్లిదండ్రుల సహకారం కీలకమని వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ (బి) లో ఆదివారం పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతం, విద్యా ఫలితాలు, ఇటీవల నిర్వహించిన పరీక్షల పురోగతి, ఆరోగ్య పరిస్థితులు, హాస్టల్ పరిశుభ్రత, పోషకాహార నాణ్యత, భద్రతా ఏర్పాట్లపై తల్లిదండ్రులకు వివరించారు. తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక బోధనతో పాటు అదనపు మార్గ దర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. ప్రతి నెల కనీసం ఒకసారి హాస్టల్‌ను సందర్శించి పిల్లల చదువు, ప్రవర్తనపై పర్యవేక్షణ చేయాలని తల్లి దండ్రులను కోరారు. హాస్టల్ సిబ్బంది తల్లిదండ్రుల సమన్వయంతోనే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించగలరని అభి .ప్రాయపడ్డారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహార మెనూ, వసతి సదుపాయాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలుపై కూడా సమావేశంలో చర్చించారు. సమావేశానికి హాజరైన తల్లిదండ్రులకు భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో వసతి గృహ నాలుగో తరగతి సిబ్బంది నరేష్, తిరుపతి రావు,వెంకన్న,శంకర్‌తదితరులుపాల్గొన్నారు

# బౌద్ధ బిక్షువుల ప్రపంచ శాంతి యాత్ర



**పెద్దవూర జనంసాక్షి:** బౌద్ధ భిక్షువుల ప్రపంచ శాంతి యాత్ర ఆదివారం ఉదయం 10 గంటలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా బౌద్ధ భిక్షువులకు అంబేద్కర్ లిస్టులు, సామాజిక కార్యకర్తలు బౌద్ధ భిక్షువులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పాదయాత్రలో కంబోడియా, వియత్నాం, థాయిలాండ్,ఇండియా దేశాల నుండి బౌద్ధ బిక్షువులు సుమారు 80 మంది గత నెల 1నుండి మార్చి1,2 తారీకు వరకు శాంతి యాత్ర చేస్తున్నటువంటి బౌద్ధ బిక్షకులకు ముందుండి నడిపిస్తున్న బిఎస్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పరంధాములు,కనడం స్టార్ సినిమా హీరో గగన్ మాలిక్ ఈ యాత్రలో పాల్గొని సుమారు 5000 సంవత్సరాల క్రితం భారతదేశంలో బౌద్ధం విరజిల్లి కాలక్రమేనా బౌద్ధం అంతరించుకోవడంతో భారతదేశం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తిరిగి బౌద్ధాన్ని పునర్ జీవనాన్ని చేయడం జరిగింది. తథాగత గౌతమ బుద్ధుడు నడియాడిన నేల నాగార్జున కొండకు బౌద్ధ బిక్షువులు ఎంతో ప్రయాసపడి 450 కిలోమీటర్ల దూరం నుండి మన జిల్లాలో ఉన్నటువంటి నాగార్జునసాగర్ బుద్ధ విహార్ కు విచ్చేస్తున్నటువంటి బౌద్ధ బిక్షువులకు ప్రతి ఒక్కరూ స్వాగతం పలకాలని కోరారు.



# మానవత్వం చాటుకున్న బీజేపీ నాయకుడు దోటి కిరణ్ కుమార్ యాదవ్

## బాధిత కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం



**చండూర్, మార్చి 1 (జనంసాక్షి)** రాజకీయాలు కేవలం ఎన్నికలకే పరిమితం కాదని, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే నిజమైన సేవా భావమని చండూర్ మున్సిపాలిటీ బీజేపీ నాయకులు నిరూపించారు. చండూర్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు నివాసి కొలుగూరి వెంకటేష్ సాగర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగి పోయింది. వెంకటేష్ మరణ వార్త తెలిసిన వెంటనే బిజెపి మున్సిపల్ నాయకులు, 1వ వార్డు బిజెపి అభ్యర్థి దోటి కిరణ్ కుమార్ యాదవ్ ఆదివారం బాధిత కుటుంబాన్ని సందర్శించారు. వెంకటేష్ భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచు కుని, సామాజిక బాధ్యతగా తన వంతు సహాయంగా 10,000/- (పది వేల రూపాయలు) నగదు ను ఆర్థిక సాయంగా అంద జేశారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలోనే అసలైన తృప్తి ఉంది. ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ, అనునిత్యం ప్రజలకు అందుబాటు లో ఉంటాను. వెంకటేష్ సాగర్ కుటుంబానికి నా మద్దతు ఎప్పుడూ ఉంటుందని దోటి కిరణ్ కుమార్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, మాదగోని స్వామి, కాలనీవాసులు కల్లెట్ల రవి, మొగుదాల ధశరథ, దోటి శివ, దోటి మల్లేష్, దోటి లింగయ్య, నేతాల వెంకన్న, కన్నెగోని శ్రీకాంత్, బిజెపి నాయకులు సోమ రాజు, గండూరి మల్లేష్, భూతరాజు వేణు, దోటి అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. సమయానికి స్పందించి ఆపన్నహస్తం అందించిన కిరణ్ కుమార్ యాదవ్‌ను మరియు బీజేపీ నాయకులను స్థానిక ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## కృత్రిమ మేధతో మానవ వనరుల రంగంలో

# విప్లవాత్మక మార్పులు

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 29 (జనంసాక్షి):** మానవ వనరుల రంగంలో కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఎంవోఎస్ చీఫ్ టెక్నాలజీస్ హైదరాబాద్ ప్రతిభా నియామక మేనేజర్ జె. కోమలి తెలిపారు. శనివారం మండలంలోని దేశ్‌ముఖి విజ్ఞాన్స్ యూనివర్సిటీ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఏఐ ఆధారిత డేటా విశ్లేషణతో ఉద్యోగుల పనితీరు, నియామక ప్రక్రియలు ఉద్యోగ అనుభవం మరింత సమర్థవంతంగా మారుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు మాట్లాడుతూ, సాంకేతిక మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని భవిష్యత్ అవకాశాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. అలాగే కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి మరియు జ్ఞాన అకాడమీ టాస్క్ ఏడునెట్ ఫౌండేషన్ సంస్థ మద్దతు అందించాయి.



# అక్షర సామాజిక సేవలు అభినందనీయం

## మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది



**సూర్యాపేట (జనంసాక్షి):** అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో ఎస్ కెఆర్ కన్‌స్ట్రక్షన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో, శంకర కంటి హాస్పిటల్ హైదరాబాద్ సారథ్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, వైస్ చైర్మన్ ఎండి.షఫీ ఉల్లా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. సర్వేంద్రియాణం నయనం ప్రధానం అన్నారు. ప్రతి మనిషికి ఆరోగ్యమే మహా భాగ్యమని, ఎన్ని సంపదలు ఉన్న ఆరోగ్యం లేకపోతే అది వ్యర్థమని తెలిపారు. ప్రతి ఒక్కరు కంటి వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. విద్య, వైద్య, క్రీడా, సాంస్కృతిక సామాజిక సేవా రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న అక్షర ఫౌండేషన్ ని అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, అక్షర ఫౌండేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాసు, బత్తుల దామోదర్ రెడ్డి మండడి రమాదేవి, వీర్లపాటి వెంకన్న, సొల్లేటి ఉపేంద్రాచారి, షేక్ నజీర్ బాషా, సుభాష్ చంద్రబోస్, బ్రాహ్మణ కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి పూర్ణచంద్ర రావు, శంకర్ కమిటీ ఆర్గనైజర్ విజయకుమార్, బత్తుల ఉపేందర్, గౌరిశెట్టి అప్పారావు, నర్సింగ్ ఫ్యాకల్టీ దుర్గ భవాని, కాసర్ల సైదులు, యాస అక్షయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సబ్సిడీ వ్యవసాయ పరికరాల పంపిణీ

**నాంపల్లి మర్రిగూడ గట్టుప్పల్ మండలాలకు చెందిన 98 మంది రైతులకు ఈ సబ్సిడీ వ్యవసాయ పరికరాలు మంజూరు**

**మర్రిగూడ, మార్చ్ 1(జనంసాక్షి)**

మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రైతులకు సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి రైతులకు అందజేశారు. నల్గొండ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం లోని మునుగోడు చండూరు నాంపల్లి మర్రిగూడ గట్టుప్పల్ మండలాలకు చెందిన 98 మంది రైతులకు ఈ సబ్సిడీ వ్యవసాయ పరికరాలు మంజూరయ్యాయి. మంజూరైన వాటిలో బ్యాటరీ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, కల్టివేటర్లు, ఎంబి ప్లవ్, కేజీ వీల్స్, పవర్ గ్రేడర్లు, బ్రష్ కట్టర్లు మొదలగు సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు ఉన్నాయి...ఈ పంపిణీ కార్యక్రమం లో నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, చండూరు ఆర్డీవో శ్రీదేవి,వ్యవసాయ శాఖ ఏడి వేణుగోపాల్, వివిధ మండలాలకు చెందిన ఏవోలు , వివిధ క్లస్టర్ లకు చెందిన ఏఈవో లు పాల్గొన్నారు.

# నెమలి జాతరకు ప్రత్యేక బస్సులు

**మధిర, మార్చి 1 (జనంసాక్షి):**



నెమలి శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం (జాతర )సందర్భంగా మార్చి 2వ తేదీన మధిర బస్టాండ్ నుండి గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణానికి (నెమలి జాతరకు) ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ మధిర డిపో మేనేజర్ ఆర్. రామయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు 2వ తేదీ(సోమవారం )తెల్లవారుజామున ఉదయం 5:00 గంటల నుండి మధిర బస్టాండ్ నుంచి బస్సులు అందుబాటులో ఉంటాయని అదేవిధంగా ఆరోజు రాత్రి స్వామి వారి కళ్యాణం అయిపోయేంత వరకు కూడా నెమలి నుంచి మధిరకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. ఈ సదవకాశాన్ని మధిర మరియు పరిసర ప్రాంతాల భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

**మధిర నుండి నెమలి-చార్జీ వివరములు**

పెద్దలకు:60/, పిల్లలకు :30/,భక్తులు రద్దీని అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.

# అమరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

మధిర, మార్చి 01 (జనంసాక్షి) :



మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవ సందర్భంగా మధిర నియోజకవర్గ కేంద్రంగా మధిర మండల ఇంచార్జ్ పార్శపు ఏనొక మాదిగ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ మాట్లాడుతూ..మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ పోరులో అమరులైన త్యాగాలు మర్చిపోలేము అని ఈరోజు జాతి ఆకాంక్షన వర్గీకరణ సాధనలో మాదిగల అమరుల త్యాగాలను వర్ణించలేమని అన్నారు. జాతి పట్ల వారికున్న నిజమైన త్యాగస్ఫూర్తి మీ ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉద్యమాలకు మందకృష్ణ మాదిగ సారథ్యంలో ప్రయాణిస్తామని ప్రతి మాదిగ బిడ్డ పని చివర శాస వరకు వర్గీకరణ సాధనలో అసువులు బాసిన త్యాగాలను గుండెల్లో పెట్టుకోవాలని సునీల్ మాదిగ పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో Zఎస్.కె ఖమ్మం జిల్లా నాయకులుకనకపుడి శీను, ఎస్.కె రంజాన్,దేవదాస్ మండల అధ్యక్షుడు మేషపోగు ఇర్మియ మాదిగఓఖీఖూ మండల అధికార ప్రతినిధిదోర్నాల ఆంజనేయులు మాదిగ,ఓూఖ సీనియర్ నాయకులు,నాఐ జమీర్ మాదిగ యువజన నాయకులుకూరపాటి సురేష్ మాదిగ, రావూరి రాజా మాదిగ, కన్నె పోగు శ్రీను మాదిగనల్లమోతు కన్నా మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీ కుటుంబానికి సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో చేయూత

**ఖమ్మం, (జనంసాక్షి) :**

జూలూరుపాడు మండలం, గుండెపుడి గ్రామ పంచాయతీ పరిధిలోని రాంచంద్రపురం గ్రామంలో ఇటీవల పూనెం రుక్మమ్మ (గుమ్మస్తా అక్క) మరణించగా, ఆవిడ కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంది. ఈ విషయం తెలుసుకున్న దుద్దుకూరి సుమంత్ తన ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో స్పందించి, కర్మకాండల నిమిత్తం ఒక క్వింటా బియ్యాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా దుద్దుకూరి సుమంత్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారికి తోడుగా నిలవడమే నా లక్ష్యం... అదే నాకు నిజమైన సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు. అలాగే ఈ సేవా కార్యక్రమంలో సహకరించిన గ్రామ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాళ్లూరి వెంకటేశ్వరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు కొమ్మినేని కృష్ణమూర్తి, కొమ్మినేని పాండురంగరావు, యండపల్లి చిట్టిబాబు, కాళ్లూరి ప్రవీణ్, వాడె నర్సింహారావు, ముక్తి లక్ష్మి, ఇర్ప నగేష్, పూనెం నవీన్, భూక్యా తరుణ్, పూనెం సత్యాలు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మొబైల్ షాప్స్ అసోసియేషన్

# నూతన కమిటీ ఎన్నిక

**సూర్యాపేట (జనంసాక్షి):**



జిల్లా కేంద్రంలోని కిరాణా మర్చంట్స్ అండ్ ఫ్యాన్సీ అసోసియేషన్ భవన్ లో ఆదివారం జరిగిన సమావేశంలో సూర్యాపేట మొబైల్ షాప్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొత్తం 79 మంది సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గౌస్ భాయి, సెక్రటరీగా సూరి, కోశాధికారిగా జయప్రసాద్‌ను ఎన్నుకున్నారు.ఎన్నికల పరిశీలకు లుగా బండి శ్రీనివాస్, జలగిరి నాయుడు, బత్తుల శశి, శ్రవణ్ వ్యవహరించారు. ఎన్నిక అనంతరం నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్య క్రమంలో మొబైల్ షాప్ నిర్వాహకులు నాని, నరేష్, రమేష్, మీరా, రఫీ, శ్రీకాంత్, బద్రి, విజయ్, బాబు, సందీప్, కుమార్, ముకుందం, పవన్, కన్నా, ఫయాజ్ , ప్రవీణ్, సతీష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# బీహార్, ఒడిస్సా కూలీలకు బట్టలు గృహోపకరణాల పంపిణీ

**మధిర, మార్చి 01 (జనంసాక్షి)**

ఈ సీజన్ లో వివధ రాష్ట్రముల నుండి ఖమ్మం జిల్లా మధిర నియెజక వర్గం లో అనేక ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంత రైతు సోదర్లు పంట పొలాల్లో మిర్చి కోయుటకు అనేక నిరుపేద గిరిజన గోత్తి కోయుల కుటుంబాలు వలస వచ్చి పొలంలో గుడారనీ వేసుకొని జీవిస్తున్నారు. వారి జీవన పరిస్థితులు గమనించిన ప్రముఖ సంఘ సేవకులు (మధిర ఆశ మిత్ర )లంకా కొండయ్య తన ఫీల్డ్ విజిట్ లో ఎదురు పడిన వలస కూలీలకు తన ఇంటి అడ్రస్ ఇచ్చి, ప్రతి ఆదివారం గిరిజన సంత ను తల పించే విధంగా మధిర పట్టణంలోని అజాద్ రోడ్డులో తన గృహంనందు ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం ద్వారా తాను ఏర్పాటు చేసిన హ్యాల్పింగ్ హోమ్ (మన ఇంటిలో అదనపు వస్తువులు..., వంట పాత్ర లు ఇతర వస్తువులు ) ద్వారా వివిధ దాతలు నుంచి సేకరించిన బట్టలు వస్తువుల ను ఈ ఆదివారం పేద లుకు, మహారాష్ట్ర, బీహార్, ఒడిషా కూలీలుకు కొండయ్య చేతులు మీదుగా పంచడం జరిగింది.ఈ దుస్తులను రైతు సోదర్లు వెలివెల శ్రీనివాస రావు స్వప్న దంపతులు, ప్రముఖ ఆర్య వైశ్య మిత్రులు ఇరుకుళ్ళ బాల కోటేశ్వరరావు దంపతులు, అజాద్ రోడ్డు డైరి మిల్క్ వ్యాపారి జల్లా కాళేశ్వరరావు (వంట పాత్రలు ), ఖమ్మం పా డు రైతు సోదరులుకళ్యాణపు పుల్లారావు తండ్రి నాగేశ్వరావుమరియు ఖాజీపురం ముస్లిం సహో దరుడు ఖాషిమ్ భాయ్, మధిర బ్రాహ్మణ పరిషత్ సభ్యులు, విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి మురళి కృష్ణ శర్మ, ప్రకాష్ టైపు ఇన్స్టిట్యూట్ రమేష్ శీలం శ్రీనివాస రెడ్డి ఇంకా అనేక మంది దయార్థ హృదయులు మానవతా దృక్పథంతో మానవ సేవే బాగావంతుడు సేవగా భావించి ఈ దాతృత్వ కార్యక్రమం చేపట్టి సమాజం హితం కోసం పాటు పడుతున్నారని కొండయ్య వివరించారు.ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.













# జీవితంలో అత్యున్నత శిఖిరాలకు ఎదగాలి

**నూతనకల్ మార్చి1(జనంసాక్షి)**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని అట్టి లక్ష్యసాధనకు కృషి చేయాలనీ కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అన్నారు.మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆ లక్ష్యం దిశగా పయనించాలని అన్నారు.పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక తయారు చేసుకుని వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, ముగుళ్ళ వెంకటనారాయణ,బిక్కీ రామన్న,మహమ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్,ముగుళ్ల మధుసూదన్,సౌమ్య, ప్రియాంక,రాజేశ్వరి,నవ్య, సునీత,హేమలత,యాస్మిన్, ప్రియాంక,స్వప్న,పావని, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి అభివృద్ధిలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

# సేవలు అభినందనీయం



- ○ దృఢ నాయకత్వం - సమగ్ర దృష్టితో ముందుకు నడిపిన కలెక్టర్..
- ○ పరిపాలనకు కొత్త నిర్వచనం తెలిపిన జితేష్ వి పాటిల్..









**మణుగూరు (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి లో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిన జితేష్ వి. పాటిల్. శనివారం జిల్లా కలెక్టర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు. 2024 జూలై 16న జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన రాముని దర్శనానికి వెళు తున్న సమయంలో బూర్గంపాడు సమీపంలో ప్రమాదం జరిగి గాయపడిన క్షతగాత్రులను ఆయన స్వయంగా తన వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. 26 ఫిబ్రవరి 2026 వరకు తన పదవీకాలంలో జిల్లా సమగ్రాభివృద్ధి దిశగా స్పష్టమైన విజన్‌తో ముందుకు నడిపించారు. వ్యవసాయం, గిరిజన సంక్షేమం, యువత సాధికారత, విద్యా?ఆరోగ్య రంగాలు, పర్యావరణ పరిరక్షణ, పర్యాటకం, రహదారి మౌలిక వసతులు వంటి ప్రతి విభాగంలో సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టి అభివృద్ధిని ప్రజల దైనందిన జీవితాలకు చేరువ చేశారు.

తన పరిపాలనలో పారదర్శకత, ఫలితాల ఆధారిత అమలు, ప్రజలతో మమేకం, శాఖల సమన్వయం, 24 గంటల అందుబాటు, క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ వంటి అంశాలు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. యాస్పిరేషన్ జిల్లా పురోగతిలో మూడు జాతీయ అవార్డులు గవర్నర్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి సంపూర్ణ అభి యాన్ అవార్డు, నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీ షనర్ అవార్డు, జల సంచయ్ జల్ భాగీదారీ అవార్డులు సాధించడం ఆయన సమర్థ నాయకత్వానికి నిదర్శనంగా నిలిచింది.

వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులు:రైతు కుటుంబంలో జన్మించిన పరిపాలకుడిగా రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. మునగ సాగు, అంతర పంటలు, పెరటి కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు వంటి అనుబంధ వ్యవసాయ విధానాలను విస్తృతంగా ప్రోత్సహించి రైతుల ఆదాయ వనరులను విస్తరించారు. ఫామ్ పౌండ్లలో చేపల పెంపకాన్ని ప్రవేశపెట్టి సమీకృత వ్యవసాయ విధానాన్ని అమలు చేశారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ బయోచార్ తయారీని స్వయంగా ప్రదర్శించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధ్యమని రైతుల్లో అవగాహన కల్పించారు. వ్యవసాయాన్ని నష్టరహిత రంగంగా కాకుండా లాభదాయక రంగంగా మలచాలనే దృఢ సంకల్పంతో రైతుల్లో నూతనోత్సాహాన్ని నింపారు.

**యువత & మహిళల**

**సాధికారత:**
నిరుద్యోగ యువతకు వృత్తి విద్యా శిక్షణలు, ఫర్నిచర్ తయారీ యూనిట్లు, "గురు?శిష్య హస్తశిల్పి" కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించారు. పలు ప్రైవేట్ మరియు కార్పొరేట్ సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా సంఘాలకు సమీకృత వ్యవసాయం, కౌజు పిట్టల పెంపకం, కూరగాయల సాగు, మేకల పెంపకం వంటి రంగాల్లో శిక్షణలు అందించి ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు ఎగ్జిబిషన్లు, మేళాలు నిర్వహించారు. మహిళా సాధికారతను కుటుంబ స్థాయి నుంచి గ్రామ స్థాయికి విస్తరించే విధంగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేశారు.

**కుటుంబానికి స్థిరమైన ఆర్థిక భరోసా:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైతు ఆదాయం పెంపు దిశగా సమీకృత వ్యవసాయ ఫార్మ్ హౌస్‌లను ఆదర్శ నమూనాగా అభివృద్ధి చేశారు. ఒకే ప్రాంగణంలో పంటలు, పశుపోషణ, చేపల పెంపకం, కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం వంటి విభిన్న కార్యకలాపాలను సమన్వయంతో నిర్వహించే విధానాన్ని ప్రోత్సహించి "ఒకే భూమి ? అనేక ఆదాయ వనరులు" అనే భావనను ప్రజల్లో నాటారు. ఫామ్ పౌండ్లు, సేంద్రియ ఎరువుల తయారీ, కూరగాయలు వంటి సమీకరణతో ఖర్చులు తగ్గించి, సంవత్సరం పొడవునా ఆదాయం వచ్చేలా చక్రాకార వ్యవస్థను అమలు చేశారు. చిన్న, సన్నకారు రైతులకూ లాభదాయకమైన, పర్యావరణహితమైన వ్యవసాయ నమూనాగా ఈ ఫార్మ్ హౌస్‌లు జిల్లాలో స్ఫూర్తిదాయక మార్గదర్శకంగా నిలిచాయి.

**విద్యా-ఆరోగ్య రంగాల్లో సంస్కరణలు**
ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో రాత్రి బస చేసి విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని మౌలిక వసతుల మెరుగుదలకు చర్యలు చేపట్టారు. పాఠశాలల్లో కిచెన్ షెడ్, విద్యార్థుల్లో క్రీడా ప్రోత్సాహం అందించేదా అవసరమైన క్రీడా సామాగ్రి అందించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ పనులను పూర్తి చేయించారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణకు ప్రాధాన్యతనిస్తూ ఆధునిక పరికరాల సమకూర్పు, అత్యవసర వాహనాల ఏర్పాటు, వైద్య సిబ్బంది నియామకం వంటి చర్యలతో ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేశారు. ఆరోగ్య రంగంపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలనే సంకల్పంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదర్శప్రాయ నిర్ణయం తీసుకొని ఆయన సతీమణి ప్రభుత్వ ఆసుపత్రిలోనే మగబిడ్డకు జన్మనిచ్చారు. ప్రజలకు సమయానుకూల వైద్య సేవలు అందేలా సమగ్ర పర్యవేక్షణ చేపట్టారు.

**గిరిజనాభివృద్ధి - సిఎస్ఆర్ సమ్మిట్:**
గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) నిధులను సమర్థంగా వినియోగిస్తూ జిల్లా స్థాయిలో భారీ సిఎస్ఆర్ సమ్మిట్ నిర్వహించారు. పలు సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి విద్య, ఆరోగ్యం, తాగునీరు, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో దీర్ఘకాల ప్రణాళికలు రూపొందించారు. ఇది గిరిజనాభివృద్ధికి కొత్త దిశానిర్దేశంగా నిలిచింది. గిరిజన ఉత్పత్తులు నాయక పోడు మాస్క్ దేశవ్యాప్త గుర్తింపు ప్రత్యేక కృషి చేశారు.

**ఖనిజ సంపదకు శాస్త్రీయ దిశ**
భూవిజ్ఞాన కేంద్రంగా భద్రాద్రి:జిల్లాలో సమృద్ధిగా ఉన్న ఖనిజ సంపద, భౌగోళిక వైవిధ్యంపై సమగ్ర అధ్యయనం జరిపించి, భూవిజ్ఞాన పరిశోధనలకు భద్రాద్రి అనుకూల కేంద్రంగా అభివృద్ధి చెందగలదని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. భూగర్భ వనరులు, ఖనిజ నిల్వలు, జలవనరులు, వాతావరణ మార్పులపై లోతైన పరిశోధనలకు అవసరమైన సహజ వాతావరణం జిల్లాలో ఉన్నదని స్పష్టమైన ప్రతిపాదనలు సమర్పించారు. ఈ దూరదృష్టి ఫలితంగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సస్ యూనివర్సిటీ స్థాపనకు మార్గం సుగమమై, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను భూ విజ్ఞాన విద్యా .పరిశోధనల జాతీయ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక ముందడుగు పడింది. ఇది జిల్లా అభివృద్ధికి దీర్ఘకాల శాస్త్రీయ పునాది ఏర్పరిచిన మైలురాయిగా నిలిచింది.

**పర్యావరణ పరిరక్షణలో "భద్రాద్రి మోడల్":**
ఇంకుడు గుంతల ఉద్యమం, ఔషధ మొక్కల నాటకం, సీడ్ బ్యాంకుల ఏర్పాటు వంటి కార్యక్రమాలతో "భద్రాద్రి మోడల్"ను రూపుదిద్దించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పర్యావరణ చైతన్య కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో బాధ్యతాభావం పెంపొందించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది.

**పర్యాటకాభివృద్ధి - భద్రాద్రి ఖ్యాతి.:**
దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో ప్రతి ఆదివారం నదీహారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడానికి శ్రీకారం చుట్టారు . శ్రీరామనవమి ముక్కోటి మహోత్సవాల సందర్భంగా పటిష్ట ప్రణాళికలు అమలు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ఏరు ది రివర్ ఫెస్టివల్, కిన్నెరసాని రివర్ వాక్ , శ్రీనివాస గుట్ట ట్రెక్కింగ్, బెండలపాడు ఫారెస్ట్ వాక్ వంటి పర్యాటక ప్రదేశాలను మీడియా ద్వారా బాహ్య ప్రపంచానికి తెలియజేసి జిల్లాను పర్యాటకపరంగా ముందుకు నడిపించారు.

**క్రీడా ప్రోత్సాహంతో యువతలో స్ఫూర్తి:**
జిల్లాలోని క్రీడాకారుల అభివృద్ధికి విశేష ప్రాధాన్యతనిస్తూ ఆధునిక క్రీడా సౌకర్యాల ఏర్పాటు, మైదానాల అభివృద్ధి, అవసరమైన క్రీడా సామాగ్రి సమకూర్పులో ప్రత్యేక కృషి చేశారు. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించి ప్రతిభావంతులైన క్రీడాకారులకు వేదిక కల్పించారు. పాఠశాలలు, కళాశాలల స్థాయిలో క్రీడా ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టి యువతలో శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, పోటీ భావనలను పెంపొందించే దిశగా సమగ్ర చర్యలు అమలు చేశారు.

రహదారి మౌలిక వసతుల బలోపేతం:రహదారులపై గుంతల సమస్యను శాశ్వత పరిష్కార దిశగా తీసుకెళ్లేందుకు కోల్డ్ మిక్స్ సాంకేతికతను ప్రవేశపెట్టారు. వర్షాకాలంలో కూడా తక్షణ మరమ్మతులు చేపట్టే విధంగా దశలవారీ ప్రణాళిక అమలు చేసి ప్రధాన, గ్రామీణ రహదారులను వేగంగా పునరుద్ధరించారు.

**బ్రిక్స్ ఛాలెంజ్" - తక్కువ ఖర్చుతో నిర్మాణ విప్లవం:**
తక్కువ ఖర్చుతో ప్రహరీ గోడల నిర్మాణానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూ "బ్రిక్స్ ఛాలెంజ్" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. స్థానిక మట్టితో ఇటుకల తయారీని స్వయంగా ప్రదర్శించి యువతను భాగస్వాములుగా మార్చారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జైశ్రీరామ్ నామంతో ఇటుకల తయారీకి శ్రీకారం చుట్టారు. పర్యావరణ హిత పద్ధతిలో మట్టి ఇటుకలతో నిర్మాణం సాధ్యమని నిరూపించి ఖర్చు తగ్గింపుతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించారు.

**ప్రతిష్టాత్మక కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ:**
జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభోత్సవం, సీతారామ బహుళార్థక ప్రాజెక్ట్ జాతికి అంకితం, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం వంటి కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించారు. అలాగే శ్రీరామనవమి, ముక్కోటి మహోత్సవాలు, మున్సిపల్, పంచాయితీ ఎన్నికలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించి జిల్లా పరిపాలన సామర్థ్యాన్ని చాటిచెప్పారు.

**డ్రోన్ సాంకేతికతతో వేగవంతమైన వరద సహాయం :**
వర్షాకాలంలో గోదావరి రివర్ ఉప్పొంగి లోతట్టు ప్రాంతా లు ముంపుకు గురైన సందర్భాల్లో డ్రోన్ సాంకేతికతను వినియోగించి చిక్కుకుపోయిన బాధితులకు ఆహార పొట్లాలు, తాగునీటి సాచెట్లు మరియు అత్యవసర సరఫరాలను నేరుగా గాల్లో నుంచి దించి అందించి, వరదల సమయంలో సమయానుకూల సహాయక చర్యలు చేపట్టడం విశేషంగా నిలిచింది. ఉపాధి హామీ పథకం పనులు ల్లో పాల్గొని తాను కూడా కూలీగా పనులు చేసి ఆదర్శంగా నిలిచారు.జిల్లా అభివృద్ధికి అంకితభావంతో సేవలందించిన జితేష్ వి . పాటిల్ ప్రస్తుతం తెలంగాణ సౌతేర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సీఎండీగా బాధ్యతలు స్వీకరించారు. విద్యుత్ రంగంలో సాంకేతిక ఆధునీకరణ, వినియోగదారులకు మెరుగైన సేవలు, పారదర్శక నిర్వహణ వంటి అంశాల్లో కూడా ఆయన కొత్త ప్రమాణాలు నెలకొల్పుతారనే విశ్వాసం వ్యక్తమవుతోంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి చరిత్రలో జితేష్ వి. పాటిల్ పరిపాలన ఒక స్ఫూర్తిదాయక అధ్యాయంగా చిరస్థాయిగా నిలిచిపోతుంది. ప్రజల హృదయాల్లో నిలిచే పరిపాలకుడిగా ఆయన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకే పంటల ఫలం



## ౦సీతారామ ప్రాజెక్టు నిర్వాసితులకు ఎమ్మెల్యే హామీ

**కారేపల్లి, మార్చి01(జనంసాక్షి) :** సీతారామ ప్రాజెక్టు క్రింద భూములు కోల్పోతున్న రైతులు తాము వేసుకున్న పంట ఫలసాయం వారికే చెందేలా అధికారులుతో మాట్లాడతానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ నిర్వాసిత రైతులకు హామీ ఇచ్చారు. సీతారామ ప్రాజెక్టు క్రింద భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం పరిహారం అందించింది. పరిహారంలో రెండు పంటలకుసంబంధించి ఫలసాయం సైతం ఇచ్చామంటూ అధికారులు నిర్వాసిత రైతుల సూబాబుల్, జమాయిల్ తోటలను నరకనీయ కుండా అధికారులే టెండర్లు లేకుండా ఫలసాయంను తరలిస్తున్నారు. దీనిపై నిర్వాసిత రైతులు చీమలపాడు సర్పంచ్ మాలోత్ లలితబావుసింగ్ ఆధ్వర్యంలో ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను కలిసి ఫలసాయం రైతులకు చెందేలా చర్యలు తీసుకోలాని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ప్రాజెక్టుకు సేకరించిన భూమిలో వేసిన పంటకు పరిహారం కింద ఇచ్చిన రూ. 1.38లక్షలు ఇస్తుందని ఇది పెట్టుబడికి మాత్రమే సరిపోతుందన్నారు. సుబాబులు పంట దీర్ఘకాలిక పంట అది కోత వచ్చిందని దాని విలువ ప్రస్తుత మార్కెట్‌లో ఒక ఎకరానికి రూ. 2లక్షలు వరకు ఆదాయం వస్తుందని ఎమ్మెల్యేకు నిర్వాసిత రైతులు వివరించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయమై అధికారులతో పూర్తి వివరాలు సేకరించి కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చిరైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు కాల్వపనులకు ఎలాంటి అటంకాలు సృష్టించన్నది కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నిర్వాసిత రైతులు బచ్చలి వెంకటేశ్వర్లు, మాలోత్ స్వామి, గుజ్జర్లపూడి సైదులు, పాటి రాంబాబు, పాటి రామయ్య, గుజ్జర్లపూడి జాను, పాటి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# వెలుగుమట్ల పేదల ఇండ్ల కూల్చివేతకు నిరసన

## అఖిల పక్షం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబమ్మదహనం

**కారేపల్లి, మార్చి01(జనంసాక్షి) :** ఖమ్మం వెలుగుమట్లలో పేదల ఇండ్లను కూల్చివేతను నిరసిస్తూ అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లిలో ప్రభుత్వ దిష్టిబమ్మను దహనం చేశారు. రెక్కాడితేకాని డొక్కాడని పేదల కష్టార్జితాన్ని నెల మట్టం చేయటంపై అఖిల పక్షనేతలు ఖండించారు. ఈసంధర్బంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వై.ప్రకాశ్, మాస్ లైన్ జిల్లా నాయకులు గుగులోత్ తేజానాయక్, బీఆర్ఎస్ నాయకులు భూక్యాచందునాయక్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు నిరంకుశ జూలుం ప్రదర్శిస్తుందన్నారు. పేదలు లక్షలు అప్పు చేసి ఇండ్లుకట్టుకున్నారని, నిర్మాణ సమయంలో అభ్యంతరం చెప్పని ప్రభుత్వం ఇండ్లు కట్టి నివాసం ఉంటుండగాఎవరికి నోటీసులు ఇవ్వకుండా తెల్లవారుజామునా పోలీసు బలగాలతో వచ్చి పేదల కలసౌదవాలను కూల్తి పుట్టేడు దుఖాన్ని నింపారన్నారు. పేదలకు అండగా వెళ్ళిన అఖిల పక్ష నేతలపై కేసులు పెట్టి భయభ్రంతులకు గురిచేయటం ప్రభుత్వ నిరంకుశ విధానాలకు నిదర్శనని విమర్శించారు. పేదల ఇండ్ల కూలివేతకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు బాధ్యత వహించాలన్నారు. వెలుగుమట్ల బాధితులను డబల్ బెడ్ రూమ్‌లు కట్టించి ఇవ్వాలని నష్టపరిహారం చెల్లించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, అన్నారపు కృష్ణ, బీ.వీరు, రాయుడు, మంగయ్య, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.





# మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

**నూతనకల్ మార్చి 1 ( జనంసాక్షి)** ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలర్పించిన మాదిగ అమరవీరులకు మండల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరశురాములు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు అమరవీరుల త్యాగ ఫలితమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎదుగు వెంకట్ మాదిగ మొండి కత్తి పరశురాములు రాంబాబు మల్లయ్య చిరంజీవి హుస్సేన్ వెంకన్న ఉప్పలయ్య తదితరున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ చలిదోన లక్ష్మీనరసింహ స్వామివారి రథోత్సవం

## భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు, ప్రత్యేక ఏర్పాట్లు చేసిన దేవాలయ కమిటీ

**నాంపల్లి,మార్చి 01(జనంసాక్షి)** నాంపల్లి మండలం తుంగపాడు గ్రామపంచాయతీ పరిధిలో,గౌరారం,స్వాములవారి లింగోటం పొలిమేరలు కలిసిన చోట స్వయంభుగ వెలిసిన అత్యంత పురాతన, రాష్ట్రంలో రెండోవ యాదాద్రిగా వెలుగొందుతున్న భక్తుల ఇష్టదైవం శ్రీ శ్రీ చలిదోన లక్ష్మి నరసింహ స్వామి రథోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా,భక్తుల నమో నరసింహ అనే స్వామి నామస్మరణాల, డప్పు వాయిద్యాల మధ్య కోలాహలంగా కన్నుల పండగగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనీ, స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఈ జాతరకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా, చుట్టుపక్కల జిల్లాల ప్రజలు కూడా తరలివచ్చారు. గత వారం రోజులుగా వివిధ పూజ కార్యక్రమాలు,స్వామివారి కళ్యాణం,హోమాలు,భక్తులు మాస శేఖర్,సంతోష్, డిగెంబరు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,జాతరకు వచ్చిన భక్తులకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ కమిటీ అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కడారి శ్రీశైలం యాదవ్, స్వాములవారీ లింగోటం సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి,జర్నలిస్ట్ శంకర్,కృష్ణారెడ్డి, దేవాలయ కమిటీ చైర్మెన్, సభ్యులు వివిధ హోదాలో ఉన్న నాయకులు , భక్తులు పాల్గొనారు.





# కారేపల్లిలో ఎంఆర్‌పీఎస్ అమరుల దినోత్సవం

**కారేపల్లి, మార్చి01(జనంసాక్షి) :** ఎంపీఆర్‌పీఎస్‌ఉద్యమంలో అసువులు బాసిన అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఆదివారం కారేపల్లిలో నిర్వహించారు. ఎంఆర్‌పీఎస్ నేతలు ఆదెర్ల రామారావు, ఆదెర్ల అంజయ్య అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అమరుల చిత్రపటాలను పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్బంగా ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకులు కాపా ప్రసాద్ మాదిగ మాట్లాడుతూ అమరుల ఉద్యమఫలితమై ఎస్సీ వర్గీకరణ అని అన్నారు. అమరుల త్యాగాలు వృధాకానీయమన్నారు. మాదిగల అభివృద్ధికి అమరులు చేసిన కృషి శ్లాఘనీయమని, వారు చిరస్మరనీయులని కొనియాడారు. ఈసందర్బంగా కళాకారుడు ఆదెర్ల శంకర్‌రావు పాడిన పాట ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగేందర్ మాదిగ, గజ్జల శ్రీనివాసరావు, ఆదేర్ల ఉపేందర్, కేసగాని బాలకృష్ణ, చింతల శ్రీను, చీకుర్తి అంజయ్య, ఇల్లందుల సాంబ, ఆదేర్ల వీరస్వామి, ఆదేర్ల అరుణ, చీకుర్తి గురమ్మ, మాట్ల ఉమా, గౌరీ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# హామీ నిలబెట్టుకున్న 33వ వార్డు కౌన్సిలర్



**భువనగిరి పట్టణం, మార్చ్1 (జనంసాక్షి)** భువనగిరి పట్టణంలోని ఓంకార్ టాకీస్ ఎదుట గత 20 సంవత్సరాలుగా ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను ఈరోజు విజయవంతంగా మార్పిడి చేయించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 33వ వార్డు కౌన్సిలర్ నాకోటి నగేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. స్థానిక ప్రజలు పలుమార్లు ఆందోళన వ్యక్తం చేసిన ఈ సమస్యను ప్రాధాన్యంగా తీసుకుని, వార్డు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ట్రాన్స్ఫార్మర్ మార్పిడి చేపట్టినట్లు కౌన్సిలర్ తెలిపారు. దీని వల్ల రహదారిపై సంచరించే వాహనదారులు, పాదచారులు మరియు సమీప వ్యాపారులకు ఉపశమనం కలిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన విద్యుత్ శాఖ అధికారులకు మరియు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యాల మెరుగుదల కోసం ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని హామీ ఇచ్చారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్ విజిత ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి

**నాంపల్లి మార్చి 01 (జనం సాక్షి)** మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన నల్లపు లింగమ్మ మరణించిన విషయం తెలుసుకున్న సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి గ్రామానికి చేరుకొని లింగమ్మ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలియజేసి అంత్యక్రియల కోసం 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వీరితో పాటు మాజీ ఎంపీటీసీ బెక్కం రమేష్,మాజీ ఉప సర్పంచ్ ఆవుల వెంకటయ్య,వార్డు సభ్యులు మారగోని గంగయ్య ,జంపాలా జంగయ్య, బుషిపాక దశరథ,నల్లపు వెంకటేశ్వర్లు, కీత హరిబాబు, నల్లపు నాగరాజు, గడ్డి వెంకన్న,గడ్డి పుల్లయ్య, సురిగి నరసింహ, బెక్కం నాగరాజు, బెక్కం రాంబాబు, నల్లపు బాలరాజు ఉన్నారు.



# క్రిస్టియన్ మైనారిటీ కోటాలో పిన్నింటి స్టాన్లీకి కోఆప్షన్ మెంబర్ పదవి ఇవ్వాలి

## మూడు దశాబ్దాల సామాజిక సేవకు గుర్తింపుగా డిమాండ్

**భువనగిరి, మార్చ్ 01 (జనంసాక్షి)**
సామాజిక, ఆధ్యాత్మిక రంగాల్లో మూడు దశాబ్దాలుగా విశేష సేవలందిస్తున్న ప్రముఖ క్రైస్తవ సేవకుడు పిన్నింటి స్టాన్లీ క్రిస్టియన్ మైనారిటీ కోటాలో కోఆప్షన్ మెంబర్ పదవికి వందశాతం అర్హుడని స్థానిక మేధావులు, సేవాసంస్థల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో తొలి పాస్టర్ కుటుంబ వంశంలో జన్మించిన స్టాన్లీ, చిన్ననాటి నుంచే సేవామార్గాన్ని అవలంబించారు. అడల్ట్ లిటరసీ కార్యక్రమాలు, దళితవాడల్లో రాత్రి పాఠశాలలు, చైల్డ్ డెవలప్మెంట్ సమ్మర్ ప్రోగ్రామ్స్ వంటి పలు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. తన సహచారిణి పిన్నింటి సరోజన రెడ్డి సహకారంతో పేద నిరుద్యోగ మహిళలకు కుట్టు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి వందల మందికి స్వయం ఉపాధి కల్పించారు. అనాధాశ్రమాలు, వృద్ధులు, విభిన్న ప్రతిభా వంతులు, వలస కార్మికులు, ఒంటరి మహిళలకు సహాయం చేస్తూ 15 సంవత్సరాలుగా సేవలను విస్తరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అవసరమైన సామగ్రి పంపిణీ, ఆసుపత్రుల్లో రోగులకు పండ్ల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కోవిడ్ లాక్డౌన్ సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గు, ఇటుక బట్టీలలో పనిచేసే వలస కార్మికులకు నిత్యావసర సరుకులు అందించడం, శానిటైజర్లు, మాస్కులు పంపిణీ చేయడం, జర్నలిస్టులకు సహాయం చేయడం ఆయన సేవల్లో మరపురాని అధ్యాయం. 2006లో సలకపూర్ క్రాస్ రోడ్ వద్ద త్రవ్వించిన బోర్వెల్ ద్వారా వేలాది మంది ప్రయాణికులు, స్థానికులకు నీటి సదుపాయం కల్పించడం విశేషం. విద్యా రంగంలోనూ ఆయన కృషి కొనసాగుతోంది. 2015 నుంచి భువనగిరిలో కేంద్రీయ విద్యాలయ స్థాపన కోసం నిరంతరంగా



పోరాటం చేస్తున్నారు. హైవే పక్కన ఉన్న పాఠశాలకు సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం కొనసాగిస్తున్నారు. రాజకీయ రంగంలోనూ సేవలందించిన స్టాన్లీ, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్లో పలు బాధ్యతలు నిర్వహించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ మైనారిటీ విభాగంలో జిల్లా ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పార్టీ కార్యకలాపాల్లో చురుకైన పాత్ర పోషించారు. సామాజిక సేవకు గుర్తింపుగా భువనగిరి ఆర్డీవో, మున్సిపాలిటీ అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు రాష్ట్ర, జిల్లా స్థాయిలో పలు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశాయి. కోవిడ్ సమయంలో విశేష సేవలకు రాష్ట్రస్థాయి పురస్కారాలు కూడా అందుకున్నారు. ఇంత విస్తృత అనుభవం, అంతర్జాతీయ పరిచయాలు కలిగిన పిన్నింటి స్టాన్లీకి క్రిస్టియన్ మైనారిటీ కోటాలో కోఆప్షన్ మెంబర్ పదవి ఇస్తే ప్రజాసేవకు మరింత ఊతం లభిస్తుందని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఆయన సేవలకు ఇది తగిన గుర్తింపవుతుందని పేర్కొంటున్నారు.










# చండూరులో వైభవంగా చండీయాగం

## భక్తిపారవశ్యంలో మునిగితేలిన భక్తులు

**చండూరు, మార్చి 01 (జనంసాక్షి)**



నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని అయ్యప్ప స్వామి ఆలయం ఆదివారం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. బ్రాహ్మణ పరిషత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ప్రవీణ్ శర్మ నేతృత్వంలో నిర్వహించిన చండీయాగం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా సాగింది. ఉదయం నుండే వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. శాస్త్రోక్తంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ యాగాన్ని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. లోక కళ్యాణార్థం నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చండూరు మున్సిపల్ ఛైర్మన్ కోడి శ్రీనివాస్ - లావణ్య దంపతులు.ప్రముఖ నాయకులు మధుసూదన్ రావు.సోమ నర్సింహా - జ్యోతి దంపతులు.వీరితో పాటు బ్రాహ్మణ పరిషత్ ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు మరియు స్థానిక భక్తులు విశేషంగా పాల్గొన్నారు. యాగం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ గావించారు. ప్రవీణ్ శర్మ గారు మాట్లాడుతూ.. సమాజం సుభిక్షంగా ఉండాలని, అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని కోరుతూ ఈ చండీయాగాన్ని సంకల్పించినట్లు తెలిపారు. ఈ వార్తను మీ సోషల్ మీడియా గ్రూపుల్లో లేదా స్థానిక పత్రికా ప్రతినిధులకు పంపడానికి సిద్ధంగా ఉంది.




# ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

**వలిగొండ మార్చి 01 (జనం సాక్షి)**
మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2004:నుండి 2026 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రవాస భారతీయులు. కళాశాల నిర్మాణ దాత డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి, స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతా వ్యక్తి మల్లారెడ్డి గ్రామంలో విద్యను అభ్యసించి ఈ ప్రాంతా పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పది అని పుట్టిన ఊరు మమకారంతో ఈ కళాశాల భవనం, పాఠశాల భవనం స్వంత ఖర్చులతో నిర్మించారని, గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ సముదాయం నిర్మించారని అన్నారు. వాటి అన్నిటితో ఈ ప్రాంత్తానికే వన్నె తెచ్చిన వ్యక్తి మల్లారెడ్డి కొనియాడారు.విద్యార్థుల కోరిక మేరకు కళాశాల వద్ద ఆర్టిసి రిక్వెస్ట్ బస్ స్థాప్ ఏర్పాటుచేస్తానని హామీ ఇచ్చారు.
పైళ్ల మళ్ళా రెడ్డి మాట్లాడుతూ నేను చిన్న నాడు ఈ ప్రాంతంలోనే చదువుకున్నానని అప్పుడు వసతులు లేక చాలా ఇబ్బంది ఎదురుకున్నానని విద్యార్థుల సమస్యలు దృష్టిలో పెట్టుకొని జూనియర్ కళాశాల భవనం 2.2 కోట్లతో నిర్మించానని అన్నారు. అప్పటి ప్రభుత్వం 5 సంవత్సరాల ఖర్చులు భరించాలని కోరడంతో ఒప్పుకొని నిర్మాణ పనులు చేపట్టానని అన్నారు. ఇప్పటివరకు భవనం మారమ్మతులు కూడా నేనే భరిస్తున్నాని అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు. పాఠశాల అధ్యాపకులు, విద్యార్థుల కోరిక మేరకు కళాశాల ప్రాహరి గోడ నిర్మాణం,కళాశాలలో ల్యాబ్ సౌకర్యం, ప్రతి సంవత్సరం కళాశాలలో క్రీడాలకు 5 లక్షల చొప్పున ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థిని శ్రీజ బృందం కూచిపూడి నృత్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాల కిషన్, ప్రముఖ గాయకుడు మిట్టపెల్లి సురేందర్, ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ కుమార్, ఎంఈఓ భాస్కర్, బత్తిని లింగయ్య, కళాశాల పూర్వ అధ్యాపాకులు, అధ్యాపాక బృందం, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి కొత్త పాలకవర్గానికి కుమ్మరి సంఘం ఘన సన్మానం

**భువనగిరి పట్టణం, మార్చి 1 (జనంసాక్షి)**
భువనగిరి మున్సిపల్ చైర్మన్గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లుతో పాటు 19వ వార్డు కౌన్సిలర్ బండారు స్వర్ణలత, 20వ వార్డు కౌన్సిలర్ పచ్చాల జగన్మోహన్లను ఆదివారం పట్టణ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణ కుమ్మరి సంఘం అధ్యక్షుడు చిన్నగారి బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్త పాలకవర్గం పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సంఘం ప్రతినిధులు ఆకాంక్షించారు.సన్మానానికి స్పందించిన ప్రజాప్రతినిధులు, తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా సమన్వయంతో పని చేస్తామని హామీ ఇచ్చారు.

# ఓపెన్ ఐస్ సొసైటీ ద్వారా మహిళకు ఆర్థిక సహాయం

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**



పట్టణంలోని హరిజనవాడ కాలానికి చెందిన కస్తాల కృష్ణ ఇటీవల మరణించగా ఆయన కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని ఓపెన్ ఐస్ సొసైటీ తరఫున 5000 రూపాయల నగదు, 25 కేజీల బియ్యాన్ని కస్తాల కృష్ణ భార్య రమాదేవికి అందజేశారు. కస్తాల కృష్ణ ఇద్దరు పిల్లలు నాలుగో తరగతి, ఐదవ తరగతి ప్రస్తుతం యుపిఎస్ నెంబర్ వన్ పాఠశాలల్లో చదువుతున్నారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో వీరి పరిస్థితి దయనీయంగా ఉన్నది. పట్టణంలోని దాతలు ఆదుకోవాలని అదే విధంగా పిల్లలను వచ్చే విద్యా సంవత్సరం గురుకుల పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సులువ శ్రీను, కొడిమెల లక్ష్మణ్, పిల్లి శివశంకర్, దగ్గుపాటి రమేష్, శీలం అశోక్, పల్లె క్రాంతి, డి ఎస్ ఆర్ ట్రస్ట్ దగ్గుపాటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహనులు రాజకీయంగా ఎదగాలి

## మండల అధ్యక్షులు ఎర్రజెల్ల రమేష్



**చండూరు, మార్చి 01 (జనంసాక్షి)**
శాలివాహనులు రాజకీయాలకు అతీతంగా సంఘటితమై, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని శాలివాహన సంఘం మండల అధ్యక్షులు ఎర్రజెల్ల రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలోని స్థానిక భవాని ఫంక్షన్ హాల్లో నిర్వహించిన శాలివాహన సంఘం సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలివాహనుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఈ క్రింది అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. స్థల కేటాయింపు చండూరు మున్సిపాలిటీ పరిధిలో శాలివాహన భవన నిర్మాణానికి ప్రభుత్వం 10 గుంటల భూమిని కేటాయించి, భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి. కుల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారికి ప్రభుత్వం సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలి. వృత్తి నైపుణ్యాన్ని పెంచుకునేందుకు అవసరమైన ఆధునిక పనిముట్లను ప్రభుత్వం ఉచితంగా అందజేయాలి. పెన్షన్ సౌకర్యం శాలివాహన వృత్తిదారులు శారీరక శ్రమతో త్వరగా అనారోగ్యానికి గురవుతున్న దృష్ట్యా, 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయాలి. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కట్కూరి రవి, చిట్టిమల్ల చంద్రమౌళి, ఎర్రజెల్ల నాగరాజు, ఎర్రజెల్ల రాము, ఎర్రజెల్ల శివయ్య, నీలకంఠం సాయిలు,అచ్చాలు తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.